**విలేకరులు కావలెను**

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల   గురువారం 27 ఫిబ్రవరి 2025   పేజీలు : 4 వేల : 2.00


## ప్రధాని మోదీతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ..




ప్రధాని నరేంద్ర మోదీతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ ప్రధాని అధికారిక నివాసానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన పలు అభివృద్ధి అంశాలపై ప్రధానితో రేవంత్ చర్చించారు. తెలంగాణలో చేపట్టిన పలు ప్రాజెక్టులకు నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే పెండింగ్ నిధులూ విడుదల చేయాలని కోరారు. ఫేస్-2 మెట్రో లైన్, ఎయిర్‌పోర్ట్ పొడగింపు.. దానికి కావాల్సిన ఆర్థిక సహాయం.. అనుమతులు, మూసీ నది సుందరీకరణ నిధులు, కేంద్రం నుంచి వెనకబడిన జిల్లాలకు రావాల్సిన నిధులు, తెలంగాణకు ఐటీఐఆర్, ఐఐఎం, రీజనల్ రింగ్ రోడ్డుకు అనుమతులు, ఆర్థిక సహాయం వంటి అంశాలను ప్రధాని దృష్టికి తీసుకెళ్లారు. మరోవైపు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలోని పెండింగ్ సమస్యలను ప్రధాని దృష్టికి తెలంగాణ ముఖ్యమంత్రి తీసుకెళ్లారు. వాటిని త్వరగా పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. అయితే చర్చ సందర్భంగా ఎస్ఎల్‌బీసీ ప్రమాదం గురించి ప్రధాని మోదీ అడిగారు. పరిస్థితి ఎలా ఉందంటూ ఆరా తీశారు. టన్నెల్‌లో చిక్కుకున్న ఎనిమిది మంది కార్మికులను కాపాడేందుకు సహాయక చర్యలు కొనసాగుతున్నాయని రేవంత్ చెప్పారు. భారీగా నీరు, బురద పేరుకుపోవడంతో సహాయక చర్యలకు ఆటంకం కలుగుతోందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో రేవంత్ రెడ్డితోపాటు ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు, చీఫ్ సెక్రటరీ శాంతికుమారి, డీజీపీ జితేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సమావేశం అనంతరం పలువురు కేంద్రమంత్రులనూ రేవంత్ రెడ్డి కలిసే అవకాశం ఉంది.

## వేములవాడ రాజన్న ఆలయం మోస్ట్ పవర్ ఫుల్

# కేంద్రమంత్రి బండి సంజయ్




వేములవాడ రాజన్న ఆలయం మోస్ట్ పవర్ ఫుల్ అని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని వేములవాడ రాజన్న ఆలయంలో వైభవంగా శివరాత్రి ఉత్సవాలు జరుగుతున్నాయి. శివరాత్రి సందర్భంగా రాజన్న ఆలయానికి వెళ్లిన బండి సంజయ్.. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మహా శివరాత్రి సందర్భంగా శక్తివంతమైన రాజన్నను దర్శనం చేసుకున్నానని తెలిపారు. దక్షిణ కాశీగా పిలువబడే రాజన్న ఆలయానికి వివిధ రాష్ట్రాలు, దేశాల నుండి కూడా భక్తులు వస్తున్నారన్నారు. రాజన్న ఆలయం ఎంతో శక్తివంతమైన దేవస్థానమని.. ప్రధాని మోడీ కూడా వేములవాడ రాజన్నను దర్శనం చేసుకున్నారని గుర్తు చేశారు. దేశ ప్రధాని దర్శించుకున్నప్పటి నుంచి దేశ వ్యాప్తంగా వేములవాడ రాజన్న గురించి చర్చ జరుగుతోందని.. అప్పటి నుండి దేశ ప్రజలు కూడా వేములవాడకి వెళ్ళాలని అనుకుంటున్నారని తెలిపారు. మహా శివరాత్రి వేములవాడలో ఏర్పాట్లు చాలా బాగున్నాయని.. ఈఓ, సిబ్బంది, పలు సేవ సంస్థలకు అభినందనలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో లాస్ట్ వరకు భక్తులకు సౌకర్యాలు కొనసాగించాలని సూచించారు.

## ఆల్మోస్ట్ అక్కడ వరకూ వెళ్లిన ఆర్మీ బృందం



ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో రెస్క్యూ ఆపరేషన్ ముమ్మరంగా కొనసాగుతోంది. ఎన్డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్, ఆర్మీ, నేవీ బృందాలు దాదాపు ప్రమాదం జరిగిన స్థలం వరకూ వెళ్లాయి. 10 మీటర్ల టన్నెల్‌లో 15 అడుగుల మేరకు బురదనీరు చేసుకోవడంతో ఇంకా ముందుకు వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం టన్నెల్‌లోని బురదనీటిని తొలగించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. గ్యాస్ కట్టర్లతో బోరింగ్ మిషన్ భాగాలు కటింగ్ చేస్తున్నారు. మరోవైపు కన్వేయర్ బెల్టు పునరుద్ధరణకు ఇంజినీర్లు ప్రయత్నం చేస్తున్నారు. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావులు నిత్యం పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు. కాగా, నాగర్ కర్నూల్ జిల్లా దోమల పెంట సమీపంలోని ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో 14 కిలోమీటర్ల లోపల పైకప్పు కూలిపోగా.. టన్నెల్‌లో ఎనిమిది మంది సిబ్బంది చిక్కుకుపోవటం అందరినీ ఆందోళనకు గురిచేస్తోంది. అయితే.. అందులో చిక్కుకుపోయిన సిబ్బందిని రక్షించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని రకాలుగా ప్రయత్నిస్తున్నాయి. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, సింగరేణి రెస్క్యూ బృందాలతో పాటు హైడ్రా, ఇండియన్ ఆర్మీ, స్పెషల్ బెటాలియన్ల ఆధ్వర్యంలో సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. మరోవైపు.. ప్రభుత్వం ఇంత కష్టపడి నిద్రహారాలు మాని రెస్క్యూ ఆపరేషన్ చేస్తుంటే.. విపక్షాలు విమర్శలు చేయడం సరికాదని ప్రభుత్వ పెద్దలు మండిపడుతున్నారు. ఈ పరిస్థితి కారణం గత బీఆర్ఎస్ ప్రభుత్వమే అని కాంగ్రెస్ నేతలు అంటుంటే.. కాంగ్రెస్ నిర్లక్ష్యం కారణంగానే ఎనిమిది మంది కార్మికుల జీవితాలు అగమ్యగోచరంగా మారాయని బీఆర్ఎస్ నేతలు ఆరోపిస్తున్నారు.

## యముడు పిలుస్తున్నాడు అంటూ డిగ్రీ విద్యార్థి

# సూసైడ్ నోట్ రాసి ఆత్మహత్య




అమ్మానాన్న క్షమించండి. నన్ను యముడు పిలుస్తున్నాడు. నేను వెళ్తున్నా.. బై.. బై..' అంటూ డిగ్రీ విద్యార్థి సూసైడ్ నోట్ రాసి ఆత్మహత్య చేసుకున్నాడు. రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం ధర్మారం గ్రామానికి చెందిన పొట్ల మంజుల, బాలమల్లు దంపతులు తమ పెద్ద కొడుకు రాకేశ్ ను హైదరాబాద్ లోని ప్రైవేట్ కాలేజీలో డిగ్రీ ఫస్ట్ ఇయర్ లో చేర్పించారు. మూడు రోజుల కింద రాకేశ్ ఇంటికి ఫోన్ చేసి చదువుకోవడం ఇష్టం లేదని చెప్పాడు. తల్లిదండ్రులు రమ్మనడంతో శనివారం అతడు హైదరాబాద్ నుంచి లగేజీతో సిరిసిల్లకు వెళ్లాడు. సొంతూరు వెళ్లే ఆటో డ్రైవర్ కు బ్యాగ్ ఇచ్చి అతడు ఎటో వెళ్లిపోయాడు. కొడుకుకు తల్లిదండ్రులు ఫోన్ చేయగా స్విచ్చాఫ్ రావడంతో అదే రోజు సిరిసిల్ల పోలీసులకు ఫిర్యాదు చేయగా మిస్సింగ్ కేసు నమోదు చేశారు. మంగళవారం ఉదయం హైదరాబాద్ లోని కాచిగూడ రైల్వే ట్రాక్ పై పడి రాకేశ్?సూసైడ్ చేసుకున్నాడని రైల్వే పోలీసులు తల్లిదండ్రులకు సమాచారం అందించారు. రాకేశ్?మృతితో గ్రామంలో విషాదం నెలకొంది.



మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## పెరుగుతున్న ఎండలు ఒంటిపూట బడులకు అంతా సిద్ధం



ఈ ఏడాది ఎండలు మండుతాయని వాతావరణ శాఖ ఇప్పటికే హెచ్చరికలు జారీ చేసింది. హైదరాబాద్ నగరంతో పాటు జిల్లాల్లో పగటి పూట అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఇలాంటి పరిస్థితిలో వడదెబ్బ సోకే అవకాశం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. పెరుగుతున్న ఎండల నేపథ్యంలో పిల్లలకు ఒంటిపూట బదులు నిర్వహిస్తే మంచిదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఎండ వేడిమి ఇలాగే కొనసాగితే మార్చి మెదటి వారం నుంచే ఒంటిపూట బడులు నిర్వహించే అవకాశం ఉందని పాఠశాల విద్యాశాఖ అధికారులు చెబుతున్నారు. తెలంగాణలో ఉదయం 10 గంటలు దాటగానే సూర్యుడు భగభగమంటున్నాడు. మార్చి నెల కూడా రాకుండానే ఎండల తీవ్రత తీవ్రంగా ఉండడంతో రోడ్ల వెంట బండ్లు పెట్టుకుని చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునేవారు మలమలలాడిపోతున్నారు. ఇక బళ్లకు వెళ్లే విద్యార్థుల పరిస్థితి మరీ దారుణంగా తయారైంది. ఎండల్లో స్కూల్కు వెళ్లేందుకు నానా అవస్థలు పడుతున్నారు. దీంతో విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని కాస్త ముందుగానే ఒంటిపూట బడులు నిర్వహించాలని విద్యార్థి సంఘాలు కోరుతున్నాయి. ప్రభుత్వం కూడా ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించినట్లు సమాచారం. ఈ ఏడాది ఎండలు మండుతాయని వాతావరణ శాఖ ఇప్పటికే హెచ్చరికలు జారీ చేసింది. ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. పెరుగుతున్న ఎండల నేపథ్యంలో పిల్లలకు ఒంటిపూట బదులు నిర్వహిస్తే మంచిదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఎండ వేడిమి ఇలాగే కొనసాగితే మార్చి మెదటి వారం నుంచే ఒంటిపూట బడులు నిర్వహించే అవకాశం ఉందని పాఠశాల విద్యాశాఖ అధికారులు చెబుతున్నారు. తెలంగాణలో ఉదయం 10 గంటలు దాటగానే సూర్యుడు భగభగమంటున్నాడు.

## కుందా ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్కాలర్ షిప్ ప్రశంస పత్రాలు....



**యాదాద్రి భువనగిరి జిల్లా ఫిబ్రవరి / 26 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం కుందా సత్యనారాయణ కళాధాం సకల దేవతల సన్నిధి దేవాలయంలో కుందా ఫౌండేషన్ ఆధ్వర్యంలో భువనగిరి , ఆలేరు , యాదగిరిగుట్ట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని విద్యార్థులకు స్కాలర్ షిప్ మరియు ప్రశంసా పత్రాలను కుందా ఫౌండేషన్ చైర్మన్ ప్రతిభ చేతుల మీదుగా ఉత్తీనులైన విద్యార్థులకు ఒక్కొక్కరి చొప్పున 10,000/- 25 మందికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ ప్రతిభ పాల్గొన్న మాట్లాడుతూ కృషి ఉంటే మనుషులు ఋషులవుతారు అనేదానికి నీ దర్శనం నేటి విద్యార్థుల ప్రతిభ మరియు చదువుపై వారికి ఉన్న శ్రద్ధలతో పాటు క్రీడలలో రాణించాలని , ఉన్నత శిఖరాలను అధిరోహించాలని , కన్న తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని మంచి చదువుల ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు వస్తాయని విద్యార్థులకు సూచించారు. భవిష్యత్తులో ప్రభుత్వ కళాశాల మరియు పాఠశాలలో చదివే విద్యార్థులకు తమ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళల ఉంటాయని కుందా ఫౌండేషన్ చైర్మన్ తెలిపారు. కుందా హైమవతి , కుందా ప్రతాప్ , కుందా ప్రతీక్ , దన్యా , మేనేజర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కొలనుపాక సోమేశ్వర ఆలయంలో ప్రభుత్వ విప్ ప్రత్యేక పూజలు



**యాదాద్రి భువనగిరి జిల్లా ఫిబ్రవరి / 26 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలోని శ్రీ సోమేశ్వర స్వామి వారి ఆలయం , గోలనుకొండ గ్రామంలోని శంభు లింగేశ్వర స్వామి ఆలయాలలో శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం రోజు ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ , ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య కుటుంబ సభ్యులతో ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. ఆలయ పరిసరాలు మొత్తం ఓం నమ:శివాయ అనే నామస్మరణలతో మారుమ్రోగాయి. ఈ కార్యక్రమంలో శివ భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శ్రావణ నక్షత్రం సందర్భంగా స్వర్ణగిరిలో గిరి ప్రదక్షణ




**-భక్తులకు మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపిన ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు..**

**-సంస్కృతిక కార్యక్రమంలో గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రధానం చేసిన చైర్మన్ మానేపల్లి గోపికృష్ణ..**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఫిబ్రవరి / 26 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి తిరుమల శ్రీ స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి శ్రవణా నక్షత్రాన్ని పురస్కరించుకొని బుధవారం రోజు ఉదయం ఆలయ ప్రధాన ద్వారా అనంతరం స్వామివారి పాదాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం స్వామివారి శ్రవణా నక్షత్రం సందర్భంగా సుమారు 128 మంది భక్తులు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి నామాలను పటిస్తూ గిరి ప్రదక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ప్రత్యేక క్యూ లైన్ ల ద్వారా భక్తులకు దర్శన భాగ్యాన్ని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు , చైర్మన్లు మానేపల్లి మురలీకృష్ణ గోపికృష్ణల ఆదేశాల మేరకు ఆలయ సిబ్బంది కల్పించారు. గిరి ప్రదక్షణలో పాల్గొనుచున్న భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలవకుండా మంచినీటి సదుపాయాలు మజ్జిగ వంటివి పంపిణీ చేశారు. రానున్న వేసవికాలం దృశ భక్తుల సౌకర్యార్థం చలువ పందిళ్ళను ఏర్పాటు చేసినట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు తెలిపారు.

## పలు శివాలయాలలో పూజలు నిర్వహించిన భువనగిరి ఎమ్మెల్యే



**-కుంభం అనిల్ కుమార్ రెడ్డి..**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఫిబ్రవరి / 26 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ పచ్చల కట్టా సోమేశ్వరాలయం , బీబీనగర్ మండలం పడమటి సోమవారం గ్రామం లింగ బసవేశ్వర దేవాలయం , పట్టణ శ్రీ లక్ష్మీనారాయణ దేవాలయం హనుమాన్ వాడ , నాగిరెడ్డిపల్లి రమణానంద క్షేత్రంలో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోని పలు శివాలయాలు భక్తులతో పోటెత్తాయి. శివ నామ స్మరణలతో శివాలయాలు మార్మోగాయి. ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యులు మాట్లాడుతూ ఈ సంవత్సరం భువనగిరి నియోజకవర్గ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని నియోజకవర్గ వ్యాప్తంగా పాడి పంటలు సమృద్ధిగా పండాలని ఆ మహా శివుని ప్రార్థించినట్లు తెలిపారు.

## పోలింగ్ సామాగ్రి పంపిణీ తీరును పరిశీలించిన కలెక్టర్....



**-డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను సందర్శించిన అదనపు కలెక్టర్..**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఫిబ్రవరి / 26 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో వరంగల్ , ఖమ్మం , నల్గొండ ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల నిర్వహణకు సంబంధించిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను సందర్శించి..పోలింగ్ సామాగ్రి పంపిణీ తీరును పరిశీలించినట్లు జిల్లా ఎన్నికల అధికారి , కలెక్టర్ హనుమంత రావు తెలిపారు. పోలింగ్ 27.02.2025 గురువారం ఉదయం 8:00 గంటల నుండి సాయంత్రం 4:00 గంటల వరకు జరగనున్న నేపథ్యంలో బుధవారం 26.02.2025 రోజున రాయిగిరిలో విద్యా జ్యోతి హై స్కూల్ లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుండి..పోలింగ్ సిబ్బంది పిఓలు , ఎపిఓలు ,ఓపిఓలు , మైక్రో అబ్జర్వర్ ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామగ్రిని తీసుకొని , వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు సురక్షితంగా తరలివెళ్లారు. ఈ ప్రక్రియని జిల్లా ఎన్నికల అధికారి , కలెక్టర్ హనుమంత రావు , రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి స్వయం గా పరిశీలించారు. పోలింగ్ ప్రక్రియపై జిల్లా కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు జిల్లాలో మండలానికి ఒక్కటి చొప్పున 17 పోలింగ్ కేంద్రాలు పూర్తిగా సిద్ధంగా ఉన్నాయన్నారు. పోలింగ్ సిబ్బంది ఎన్నికల నిబంధనలను పూర్తిగా అవగాహన చేసుకుని విధులను నిర్వర్తించాలన్నారు. ఓటింగ్ గోప్యతను ఖచ్చితంగా పాటించాలని అన్నారు.డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలోని ఏర్పాట్లను స్వయంగా పరిశీలించిన ఆయన , తాగునీటి వసతి , వైద్య శిబిరం , అల్పాహారం , భోజన వసతి , షామియానాలు వంటి అన్ని వసతులు సమర్థంగా అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఎన్నికల నిర్వహణకు చేపట్టిన చర్యలు. మొత్తం ఓటర్లు 984 , సిబ్బంది నియామకం 17 మంది , పిఓలు17 మంది , ఎపిఓలు 17 మంది ప్రతి పోలింగ్ స్టేషన్ కు , ఓపిఓలు 34 మంది , మైక్రో అబ్జర్వర్లు17 , రూట్ ప్లాన్... ప్రతి మూడు పోలింగ్ కేంద్రాలకు ఒక్క సెక్టార్ ఆఫీసర్ల చొప్పున 6 సెక్టార్ ఆఫీసర్లను ఏర్పాటు చేయడం జరిగింది. సమగ్ర మౌలిక సదుపాయాల ఏర్పాటు తాగునీరు , విద్యుత్ , ఫర్నిచర్ , మూత్రశాలలు , సీసీ కెమెరాలు , వెబ్ కాస్టింగ్ అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేశామన్నారు. పోలింగ్ సిబ్బందికి ప్రత్యేక మార్గదర్శకాలు.పోలింగ్ సామగ్రి సరైన విధంగా అందిందా అనే విషయాన్ని చెక్‌లిస్ట్ ఆధారంగా ధృవీకరించాలి. బ్యాలెట్ పద్ధతి ప్రకారం పోలింగ్ నిర్వహణపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఓటింగ్ కేంద్రాలకు బందోబస్తు నిర్వహించే పోలీసు సిబ్బంది తరలింపునకు ప్రత్యేక బస్సుల ఏర్పాటు. పోలింగ్ సామగ్రి తరలింపు సమయంలో ఎలాంటి సమస్యలు తలెత్తినా సంబంధిత అధికారులను వెంటనే సమాచారం అందించాలి. జిల్లాలో మొత్తం 17 పోలింగ్ కేంద్రాల్లో గురువారం ఉదయం 8:00 గంటల నుండి సాయంత్రం 4:00 గంటల వరకు ఓటింగ్ కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో భువనగిరి , చౌటుప్పల్ ఆర్డీవోలు కృష్ణా రెడ్డి , శేఖర్ రెడ్డి అధికారులు , పోలింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## సత్యాంజనేయ స్వామి దేవాలయంలోధ్వజస్థంభ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమం



**ఫిబ్రవరి 26 మన వార్త ప్రతినిధి.**

కర్తాల్ మండలం మర్రిపల్లి గ్రామంలో శ్రీసత్యాంజనేయ స్వామి వారి దేవాలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామి దర్శనం చేసుకున్న టాస్క్ - సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూధ్వజ స్తంభ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమంలోపాల్గొని,స్వామివారిని దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందని,స్వామి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరు ఎల్లప్పుడు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుటున్నానని తెలియజేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాలకుర్ల యాదయ్య గౌడ్,కరుణాకర్ గౌడ్,ఆలయ కమిటీ సభ్యులు బాలమోని నారయ్య గౌడ్,సురిగి జంగయ్య గౌడ్,మారమోని రాములు, సురిగి యాదయ్య గౌడ్,నిరంజన్ గౌడ్,మల్లయ్య గౌడ్,ఉడుతా యాదయ్య, రాజు,గౌతం,మహేష్,యశ్వంత్ రెడ్డి, ఈర్లపల్లి చందు,లక్ష్మన్,రాఘవేందర్, గడిగే శివ,బలమోని శివ,శివ,అజీజ్ లతో పాటు గ్రామస్తులు,ఐక్యత ఫౌండేషన్ సభ్యులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## హరిహరనాథ స్వామి దేవాలయంలో శ్రీకాంత్ రావు ప్రత్యేక పూజలు



**గజ్వేల్ ఫిబ్రవరి 26(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం టీపీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు గజ్వేల్ నియోజకవర్గం లోని జాలిగామలో వెలసిన హరిహరనాథ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు బండారు శ్రీకాంత్ రావుతో పాటు ఆయన వెంట వెళ్లిన పలువురికి ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో, అష్ట ఐశ్వర్య ఆయురారోగ్యాలతో తులతూగాలని భగవంతున్ని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి నాయిని యాదగిరి, సిద్దిపేట జిల్లా ఎస్సి సేల్ అధ్యక్షులు విజయ్ కుమార్, సిద్దిపేట్ జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ అనిల్ రెడ్డి, గజ్వేల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, గజ్వేల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ సమీర్, యూత్ కాంగ్రెస్ కార్యదర్శి కిషోర్, నాయకం శ్రీనివాస్, బుచ్చిరెడ్డి, యాదగిరి, రాజలింగంగౌడ్, ఆనంద్, స్వామి, శివకుమార్, మహేందర్, నవీన్ గౌడ్, మన్నే కృపాకర్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా మహాశివరాత్రి వేడుకలు..



**జమ్మికుంట, ఫిబ్రవరి 26( మన వార్త ప్రతినిధి):**
మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని జమ్మికుంట లోని శివాలయాలు భక్తులతో కిటకిటలాడింది.పట్టణంలోని శ్రీ విశ్వేశ్వర స్వామి దేవాలయంలో అభిషేకాలు,అర్చనలు వేదపండితుల మంత్రోచ్చారణ తో ప్రత్యేక పూజలు చేశారు.స్వామి దర్శనానికి వేకువజాము నుండి భక్తులు బారులు తీరారు. శివనామ స్మరణతో ఆలయం మారుమోగింది. భక్తి శ్రద్ధలతో భక్తులు బోలాశంకరున్ని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ,అన్నపూర్ణ సేవాసమితి అన్ని సౌకర్యాలు కల్పించారు.

## శివాలయంలో మొక్కులు చెల్లించుకున్న అంజిరెడ్డి, కృష్ణా రెడ్డి..



**జమ్మికుంట, ఫిబ్రవరి 26( మన వార్త ప్రతినిధి):**
మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డితో కలిసి బిజెపి పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు ఆద్వర్యంలో బొమ్మలగుడి విశ్వేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు.ఈసందర్భంగా ఆలయ అర్చకులు స్వామివారికి అభిషేకం, అర్చన చేసి తీర్థ, ప్రసాదాలు అందజేశారు, ఈ సందర్భంగా అంజిరెడ్డి మాట్లాడుతూ జమ్మికుంట పట్టణంలోని పురాతన ప్రముఖ ఆలయాన్ని దర్శించుకోవడం ఆనందంగా ఉందని, ఆ విశ్వేశ్వర స్వామి వారి ఆశీస్సులు తెలంగాణ ప్రజలందరి పై ఉండి ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు సిద్ధించాలని కొరుకున్నట్టు తెలిపారు.,ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు, జిల్లా ఉపాధ్యక్షులు సంపత్ రావు, ఆకుల రాజేందర్, జీడి మల్లేష్, బచ్చు శివన్న, కొండ్లె నగేష్, ఉడుగుల మహేందర్, పొనగంటి రవి, రాచపల్లి ప్రశాంత్, శ్రీవర్తి ప్రవీణ్, అఖిల్, జోరుక శ్రీను, ఇటుకాల స్వరూప, నిరుపరాణి, కేస స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించండి..



**–పొనగంటి రవీందర్...**
**జమ్మికుంట: ఫిబ్రవరి 26( మన వార్త ప్రతినిధి):**
కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని భారీజారిటీ తో గెలిపించాలని కాంగ్రెస్ పార్టి సీనియర్ నాయకులు పొనగంటి రవీందర్ పట్టపద్రులకు విజ్ఞప్తి చేశారు. విద్యార్థులకు ట్యూషన్ చెప్పుకునే స్థాయి నుండి కష్టపడి విద్యా వ్యవస్థ స్థాపించి అనేకమంది విద్యార్థులను ప్రయోజకులను చేసి ఉన్నత స్థాయిలో నిలబడటంలో నరేందర్ రెడ్డి కృషి చేశారని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకునే దిశగా అనేక సంక్షేమ పథకాలను తీసుకొచ్చిందని అన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేసి పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ప్రతి పేదవాడికి అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళిక రూపొందిస్తుందని, గత ప్రభుత్వం 10 సంవత్సరాలుగా ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వకుండా ప్రజలను మభ్యపెట్టి 10 సంవత్సరాలు అధికారంలో ఉన్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రేషన్ కార్డులను దరఖాస్తులు స్వీకరణ చేస్తుందని త్వరలోనే ప్రతి ఒక్క కుటుంబానికి కొత్త రేషన్ కార్డు మంజూరు చేస్తుందని అన్నారు. దేశంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం ఎన్నికలప్పుడు మాత్రమే తెలంగాణలో హడావిడి చేస్తడు తప్ప పేదలకు బిజెపి ప్రభుత్వం చేసింది ఏం లేదని ఆరోపించారు. తెలంగాణలో బిజెపికి ఉనికి ఏమాత్రం లేదని ఎమ్మెల్సీ ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నరేందర్ రెడ్డిని పట్టభద్రులు మేధావులు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# పట్టబద్రులకు 'సబ్బని' ఓటోపదేశం..



**– ఎమ్మెల్సీ ఎన్నికల పై సామాజికవేత్త వెంకట్ ఎఫెక్ట్..**
**– పోలింగ్‌కు గంటల వ్యవధి ముందర పోస్టర్ రిలీజ్...**
**– నిరుద్యోగ సమస్యలపై పోరాడే వారికి మద్దతివ్వాలని పిలుపు..**
**జమ్మికుంట, ఫిబ్రవరి 26( మన వార్త ప్రతినిధి):**
ఉత్తరతెలంగాణ వ్యాప్తంగా బలమైన నెట్‌వర్క్ కలిగి ఉన్న ప్రముఖ సామాజికవేత్త, మల్టీ నేషనల్ కంపెనీ 'జెన్‌ప్యాక్ట్' గ్లోబల్ వైస్ ప్రెసిడెంట్, సేవావాది సబ్బని వెంకట్ పోలింగ్‌కు గంటల వ్యవధి ముందర ఇచ్చిన సందేశం.. ఎమ్మెల్సీ ఎలక్షన్స్‌పై బలమైన ప్రభావం చూపే అవకాశాలున్నట్టు డిస్కషన్ జరుగుతోంది. యువవాదిగా ఉన్న వెంకట్‌కు ఉన్న అనుచరగణం అంతా కూడా యువకులు అధిక సంఖ్యలో ఉండటంతో.. సరైన సమయంలో వ్యూహం ప్రకారమే వెంకట్ కార్యాచరణ ప్రకటించారనే చర్చ కూడా రాజకీయ వర్గాల్లో జరుగుతోంది. తన అనుచరగణంలోని పట్టభద్రులతో జూమ్ మీటింగ్‌లో పలు విషయాలపై కూలంకషంగా చర్చించిన సిర్సపల్లి వాసి వెంకట్ సబ్బని.. పలు విషయాలపై దాదాపుగా దిశా నిర్దేశం చేసినట్టు తెలిసింది. అయితే, ఉమ్మడి మెదక్, కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాల పరిధిలోని పట్టభద్రుల ఎమ్మెల్సీగా బరిలో నిలిచిన అభ్యర్థులో ఎవరికి మద్దతు ఇవ్వాలనే అంశంపైన ఇచ్చిన సందేశం.. ఎవరిపైన ఎఫెక్ట్ పడుతుందనే డిస్కషన్ సైతం జరుగుతోంది. నిరుద్యోగ సమస్యలపై పోరాడే సామర్థ్యం ఉన్న వారినే తమ నాయకుడిగా ఎన్నుకోవాలని, కనీసంగా పది మందికి ప్రైవేటు సంస్థల్లోనైనా ఉద్యోగవకాశాలు కల్పించే వారిని నేతగా ఎన్నుకోవాలన్నారు.నిరుద్యోగుల విషయమై చిత్తశుద్ధితో పోరాడే వారిని, కరోనా కష్టకాలంలో అనాథలైన పిల్లలకు ఉచిత విద్యను అందజేస్తానని చెప్పే వారికి, ఉద్యోగాలు రాక సూసైడ్ చేసుకున్న పిల్లల తల్లిదండ్రులకు పట్టెడన్నెం పెట్టే వారిని, తమ తరపున శాసనమండలిలో మండల సభ్యుడిగా, 'నాయకుడి'గా ఎన్నుకోవాలని సూచించినట్టు సోషల్ మీడియా వేదికగా 'సబ్బని వెంకట్ అన్న అభిమానులు' పేరిట రిలీజ్ చేసిన పోస్టర్ ద్వారా తెలుస్తోంది. మొత్తంగా పోలింగ్‌కు గంటల వ్యవధి ముందర అభ్యర్థులకు 'సబ్బని వెంకట్' పేరు వింటే టెన్షన్ వచ్చేలా చేశారనే చర్చ సైతం రాజకీయ వర్గాల్లో జరుగుతుండడం గమనార్హం. నిరుద్యోగ సమస్యల మీద చిత్తశుద్ధితో పోరాడే వారికి మాత్రమే పట్టభద్రులు, నిరుద్యోగులు మద్దతు తెలపాలనే సందేశం.. గ్రాడ్యుయేట్ల మనోగతమనే అభిప్రాయం సైతం వ్యక్తమవుతోంది. మూస రాజకీయం కాకుండా నిజమైన అభివృద్ధి, యువతకు ఉపాధి అవకాశాలు, విద్య , వైద్యం, ఉపాధి వంటి మౌలిక విషయాలపైన దృష్టి సారించాలనే విషయాన్ని సబ్బని వెంకట్ చెప్పకనే చెప్పారని డిస్కషన్ సైతం పొలిటికల్ సర్కిల్స్‌లో జరుగుతోంది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఏ మేరకు ఆయన మాటల ప్రభావం ఉంటుందో చూడాలి మరి.

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడికి నివాళులు అర్పించిన ప్రణవ్..



**వీణవంక,ఫిబ్రవరి 26( మన వార్త ప్రతినిధి):**
కాంగ్రెస్ పార్టీ నాయకున్ని కోల్పోవడం భాద కలిగించదని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.వీణవంక మండలం ఎల్బాక గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నల్లగొని వీరయ్య గౌడ్ మంగళవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందగా వారి ఇంటికి వెళ్లి పార్థివదేహానికి నివాళులు అర్పించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు.వీరయ్య కాంగ్రెస్ పార్టీకి విశేష సేవలు అందించారనీ,వారి సేవలు మరువలేనివని,భవిష్యత్ లో పార్టీ తరపున వారి కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వీణవంక మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,ఎల్బాక గ్రామ శాఖ నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ భవాని లింగశ్వరం ఆలయంలో శివనామస్మరణతో తమ భక్తిని చాటుకుంటారు



**–1100 గుమ్మడికాయలతో దీపాలను వెలిగించిరు...**
**గజ్వేల్ ఫిబ్రవరి 26, (మన వార్త ప్రతినిధి జీ మురళి)**
మహాశివరాత్రి పర్వదినం పండుగ సందర్భంగా అహ్మదిపుర్ గ్రామంలో శ్రీ భవాని లింగశ్వరం ఆలయంలో ఉదయం నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. సాయంత్రం శ్రీ భవాని లింగశ్వరం ఆలయంలో శ్రీ విశ్వనాథ్ శర్మ పంతులు, సాయి భార్గవ్ , ప్రత్యేకమైన పూజలు చేసి ఆలయంలో భవాని లింగం 1100 గుమ్మడికాయలతో దీపాలు నిర్వహించిన సందర్భంగా దీపాలను వెలిగించి అనంతరం భక్తులు పెద్ద ఎత్తున వచ్చి దీపాలను వెలిగించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందువుల ముఖ్యపండగల్లో మహాశివరాత్రి ఒకటి. శివయ్య భక్తులు పరమ శివున్ని భక్తి శ్రద్ధలతో కొలిచేందుకు శివుడికి ప్రీతికరమైన మహాశివరాత్రి నాడు అభిషేకాలు, ఉపవాసాలు, జాగరణ . శివనామస్మరణతో తమ భక్తిని చాటుకుంటారు. కోరిన కోర్కెలు తీర్చి, బాధలు తొలగించే శివయ్యను ప్రసన్నం చేసుకునేందుకు శివ పూజలు నిర్వహిస్తారు.మహాశివరాత్రి వేళ చాలా మంది ఉపవాసాలు, జాగారాలు చేస్తుంటారు. అయితే ఉపవాసం చేస్తే ఆరోగ్యానికి మంచి జరుగుతుంది ఆలయం ప్రతి ఏడాది వచ్చి ఆ మహా దేవుడికి పూజలు చేస్తూ దర్శించుకోవడం జరుగుతున్నారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో నర్సిరెడ్డి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించండి



**–టీఎస్ యూటీఎఫ్ హనుమకొండ జిల్లా కార్యదర్శి మెరుగు ప్రసన్న...**
**ఫిబ్రవరి26బీ హన్మకొండ జిల్లాబీ నడికూడ మండలం (మన వార్త ప్రతినిధి రమేష్)**
27,వ తారీకు జరగబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో నర్సిరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని యుటిఎఫ్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మెరుగు ప్రసన్న మాట్లాడుతూ ఈ ఎన్నికలు ధన రాజకీయాలకు నిబద్ధత తో పనిచేసే వారికి మధ్య జరుగుతున్న ఎన్నికలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా ఆరు సంవత్సరాల నిజాయితీగా పనిచేసిన ఉపాధ్యాయుడు విద్య ఉపాధ్యాయుల సమస్యలపై శాసనసభ మండలిలో ఉపాధ్యాయ మరియు విద్యార్థుల సమస్యలపై ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చి ఎన్నో సమస్యలు పరిష్కరించారు. వారికి వచ్చే నిధులతో ఎన్నో ప్రభుత్వ పాఠశాల పనులు చేయించడం జరిగింది. అదేవిధంగా ఇప్పుడు జరుగుతున్న ఎన్నికల్లో మళ్ళీ రెండోసారి వారిని గెలిపించి ఉపాధ్యాయ సమస్యలపై పోరాటం చేయడంలో ఆయన ఎప్పుడు ముందు ఉండే వ్యక్తి కాబట్టి మనమందరం కలిసి నర్సిరెడ్డికి మొదటి ప్రాధాన్య ఓటు వేసి గెలిపించాలని అన్నారు.